

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

# మెట్రో ప్రయాణికులకు అత్యంత భద్రత

## హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మెట్రోరైలు ప్రయాణికులకు అత్యంత భద్రతతో కూడిన రవాణా అందిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ప్రయాణికులు, సిబ్బంది భద్రతపై ఎల్అండ్‌టీ ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ డిపోలో సెమినార్, వర్క్‌షాప్ నిర్వహించారు. ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మెట్రో నిర్మాణ సమయంలో జీరో-ఫాటాలిటీ రికార్డును సాధించడంతోపాటు అనేక భద్రతా అవార్డులను పొందినట్లు గుర్తుచేశారు. ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డి మాట్లాడుతూ భద్రతకు ప్రాధాన్యమిస్తూ, మెరుగైన సేవలను తీసుకొచ్చే మెట్రో వ్యవస్థ కొనసాగుతున్నదని చెప్పారు. ఎల్అండ్‌టీ సీవోవో సుధీర్, హెచ్ఎంఆర్, ఎల్అండ్‌టీ, కియోలిస్ సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.